# ఏ ఐ పి ఎల్ సి ఎఫ్ విస్తృత కార్యవర్గ సమావేశం

**2012** ఏప్రిల్ 21న అఖిల భారత ప్రజా సాంస్కృతిక వేదిక మహాసభ కోల్‌కతాలో జరిగింది. దీనికి ఎనిమిది రాష్ట్రాల నుండి ప్రతినిధులు హాజరయ్యారు. ఈ మహాసభలో కార్యవర్గం ఎన్నికయింది. ఆరు నెలలకు ఒకసారి హిందీ, ఇంగ్లీష్ భాషల్లో ద్వి భాషా పత్రికగా 'పీపుల్స్ లిటరేచర్'ని తీసుకురావాలని కార్యవర్గం నిర్ణయించింది. తర్వాత 2019లో కార్యవర్గం సమావేశమై, వేదిక కార్యకలాపాలను కళా రంగానికి కూడా విస్తరించాలని నిర్ణయించింది. తదనుగుణంగా 2019 డిసెంబరు 15,16 తేదీలలో కోల్‌కతాలో జరిగిన మహాసభ నుండి ఏఐపిఎల్‌సిఎఫ్ ఉనికిలోకి వచ్చింది. ప్రముఖ కళాకారుడు గౌతమ్ ముఖర్జీ అధ్యక్షునిగా, కొత్తపల్లి రవిబాబు ప్రధాన కార్యదర్శిగా ఇతర రాష్ట్రాల నుండి కార్యవర్గ సభ్యులతో కార్యవర్గం ఏర్పడింది.

వేదిక తరపున 'పీపుల్స్ లిటరేచర్' పత్రిక ఇప్పటివరకు 10 సంచికలు వెలువడ్డాయి.

**ఏఐపిఎల్‌సిఎఫ్ విస్తృత కార్యవర్గ సమావేశం 2024 మార్చి 2, 3 తేదీలలో విజయవాడలో జరిగింది.** 10 రాష్ట్రాల నుండి 50 మంది ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వేదిక అధ్యక్షులు గౌతం ముఖర్జీ సాంస్కృతిక రంగంలో కర్తవ్యాల గురించి మాట్లాడారు. తమ ఆధ్వర్యంలోని 'సౌవిక్ సాంస్కృతిక చక్ర' నాటక బృందం యొక్క ప్రదర్శనల గురించి చెప్పారు. వివిధ రాష్ట్రాల నుండి హాజరైన ప్రతినిధులు తమ తమ ప్రాంతాలలో సాగించిన కార్యకలాపాల గురించి, వారు సాధించిన అభివృద్ధి గురించి, ఈ క్రమంలో వారు ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి మాట్లాడారు. ఏఐపిఎల్‌సిఎఫ్ ఉపాధ్యక్షులు దివికుమార్ ఈ వేదిక యొక్క రాజకీయ అవగాహనను వివరించారు. కర్ణాటక నుండి హాజరైన ప్రజా రచయిత స.రంగనాథ ప్రజా సాహిత్యం యొక్క దృక్పథం గురించి వివరంగా మాట్లాడారు. వేదిక కోశాధికారి రమణ ప్రసాద్ ఈనాడు విస్తరించిన సాంస్కృతిక కాలుష్యం, కుళ్ళిన సామ్రాజ్యవాద సంస్కృతి గురించి మాట్లాడారు. తమిళనాడుకు చెందిన ఓ మహిళా బృందం, ఆంధ్రప్రదేశ్, ఒడిశా ఇతర ప్రాంతాల నుండి హాజరైన ప్రజా కళాకారులు జనం పాటలు పాడారు. గౌతమ్ ముఖర్జీ తాను నిర్మించి ప్రదర్శిస్తున్న 'అమ్మ' నాటకం నుండి ఒక దృశ్యాన్ని ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్ కళాకారులు రూపొందించిన వివిధ జానపద కళారూపాలు ఈ సమావేశ సందర్భంగా ప్రదర్శించారు. వివిధ రాష్ట్రాల నుండి హాజరైన ప్రతినిధులు ఈ చర్చలలో పాల్గొన్నారు.

*****